# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.08.10.2025.

## నేరస్థులూ.... తస్మాత్ జాగ్రత్త

ఎన్.టి.ఆర్.పోలీసు కమిషనరేట్ పరిదిలో నేరం చేసి తప్పించుకోవాలనుకుంటే అది పొరపాటే

సి.సి.కెమెరాల నిడివి ఆధారంగా అతి తక్కువ సమయంలో ఎటువంటి ఆదారాలు లేని హత్య కేసును చేధించిన ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసులు

ఎన్.టి.ఆర్.పోలీసు కమిషనరేట్ నందు భద్రత అంటే కేవలం భరోసా కాదు నిరంతర పర్యవేక్షణ కూడా అంధుకే మొదటి సారి నగరాల నుండి గ్రామాల వరకు 100 శాతం సి.సి.కెమెరాల కవరేజ్

కీలక కేసును చేదించిన అధికారులకు సిబ్బందికి అభినందనలు

..... నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు

శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు ఎన్.టి.ఆర్.పోలీసు కమిషనరేట్ పోలీసు కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ప్రజల భద్రతను బలోపేతం చేయడం, ప్రజలలో పోలీసులపై విశ్వాసాన్ని పెంపొందించడం, మరియు ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించి శాంతి భద్రతలను పరిరక్షించడం మొదలైనవి ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ పోలీస్ యొక్క ప్రధాన లక్ష్యంగా, ప్రజల మేలును ఎల్లప్పుడూ ప్రాధాన్యంగా తీసుకొని, సురక్షితమైన మరియు శాంతిమయమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయాలనే సదుద్దేశంతో ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తూ పలు కీలకమైన సంస్కరణలు చేసినారు.

ఈ కృషిలో బాగంగా ...... 1. E-Pahara, 2. Cyber citizens, 3. AsTram, 4. Victim compensation, 5. Cloud Petrol's, 6. Traffic Ambassadors, 7. Falcon, 8. Cheruva, 9. సురక్షా, 10. సురక్షా డివైన్ మొదలగు కార్యక్రమాలతో ప్రజలకు విశేష సేవలనిస్తుంది ఎన్.టి.ఆర్.పోలీస్ కమీషనరేట్.

ఈ క్రమంలో నగరంలో ప్రజల భద్రత కోసం "సురక్షా" అనే పేరుతో, ఫర్ సేఫ్ నెయిబర్హుడ్ అనే కమ్యూనిటీ పోలీసింగ్ ఏర్పాటు చేసి ఎన్.టి.ఆర్.పోలీసు కమిషనరేట్ పరిదిలో 321 గ్రామాలు, 20 మండలాలు, 4 మునిసిపాలిటీలు, ఒక నగరపాలక సంస్థ, 64 వార్డులు మొత్తం 1211 చ.కిలోమీటర్లు అంతా నిరంతర సి.సి.కెమెరాల పర్యవేక్షణ అయ్యేవిధంగా సుమారు 10 వేల సి.సి.కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మధ్య కాలంలో జరిగిన పలు నేరాలను అతి తక్కువ సమయంలో సి.సి.కెమెరాల నిడివి ద్వారా

వారిని గుర్తించి ఆధునిక టెక్నాలజీ ఆదరంగా చేసుకుని వారి కదలికలపై నిఘా ఏర్పాటు చేసి అదుపులోనికి తీసుకుని అరెస్టు చేయడం జరుగుతుంది.

ఈ క్రమంలో ది.**01.10.2025** సాయంత్రం 04:00 గంటల సమయంలో గొల్లపూడిలోని బొమ్మసాని సుబ్బారావు నగర్ వద్ద మురుగునీటిలో రెండు చేతులు, రెండు కాళ్లు, తల లేని కేవలం ఒక మొండెం భాగం మాత్రమే ఉన్న మహిళ మృతదేహం ఉన్నదని సమాచారంపై భవానిపురం పోలీసు వారు అనుమానాస్పద మృతి క్రింద కేసు నమోదు చేసి ధర్యాప్తు ప్రారంభించారు.

సదరు ఘటనను తీవ్రంగా పరిగణించిన పోలీసు కమిషనర్ గారు పశ్చిమ జోన్ ఏ.డి.సి.పి. గుణ్ణం రామకృష్ణ గారు మరియు ఏ.సి.పి. శ్రీ దుర్గారావు గారి పర్యవేక్షణలో, ఇన్స్పెక్టర్ ఉమా మహేశ్వరరావు గారి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి సంఘటన స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించి, చుట్టుపక్కల విచారించారు. ఈ క్రమంలో పొత్తూరి విజయలక్ష్మి (వయసు 70 సం.), చిట్టినగర్‌లోని సాయిరాం థియేటర్ సమీపంలోని వాసవి కళ్యాణ మండపం నకు వెళ్ళి ఇంటికి తిరిగి రాలేదని వచ్చిన సమాచారం మేరకు అక్కడ పోలీసు వారు ఏర్పాటు చేసిన సి.సి.కెమెరాలను పరిశీలించి సదరు మహిళను ఒక వ్యక్తి బైక్ పై తీసుకు వెళ్ళినట్లు గుర్తించినారు, సదరు వ్యక్తి ఇంటి సమీపంలోని సీసీ కెమెరా ఫుటేజీ పరిశీలించగా, మృతురాలిని **30.09.2025** తేదీ సాయంత్రం 04.00 గంటల సమయంలో ఇంటి లోపలికి తీసుకువెళ్లినట్లు, అప్పటి నుండి మృతురాలు తిరిగి రానట్లు, తరువాత ముద్దాయిలు వంకధార హనుమాన్ జి సుబ్రహ్మణ్యం మరియు అతని కుమారుడు వంకధార లక్ష్మీ నరసింహస్వామి పలుమార్లు ఇంటి నుండి బ్యాగులతో బయటకు వచ్చి బండిపై వెళ్ళినట్టు గుర్తించినారు. వారిని ఈ రోజు అదుపులోనికి తీసుకుని విచారించి వారిని అరెస్టు చేయడం జరిగింది.

అతి తక్కువ సమయంలో నేరస్థుడు తప్పించుకోకుండా పక్కా ఆధారాలతో ఈ హత్య కేసును చేధించడంలో కీలకంగా వ్యవహరించిన అధికారులను మరియు సిబ్బందిని నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు అభినంధించారు.

ఈ సంధర్భంగా నగర పోలీసు కమిషనర్ గారు మాట్లాడుతూ... నగరంలో నేరం చేసి తప్పించుకోలేరు. ఎవ్వరూ చూడటం లేదుకదా నేరం చేసేశాము తప్పించుకున్నాము అంటే పొరపాటే, నగరంలో ప్రతి వీధిలో సి.సి.కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. సి.సి.కెమెరాలు చూస్తూనే ఉంటాయి, నేరస్తులు ఎవ్వరినీ వదిలేది లేదని, అదునాతన టెక్నాలజీని ఉపయోగించి స్మార్ట్ గా వ్యవహరిస్తూ పక్కా ఆధారాలతో నేరాలను చేధించి నిందితులను అరెస్టు చేసి శిక్ష పడే విధంగా చేయడం జరుగుతుంది. ప్రజల పట్ల పూర్తి బాధ్యత తో పోలీసు శాఖ పని చేస్తుందని ఈ పత్రికా ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేశారు.

*  *  *